క్లుప్తంగా

జిన్నాంలో వైద్యశిబిరం



సేవలందిస్తున్న వైద్యాధికారి సుష్మ

గజపతినగరం: మండలంలోని జిన్నాం గ్రామ సచివాలయంలో సోమవారం 104 వైద్య శిబిరం నిర్వహించా రు.మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మ 62 మందికి వివిధ వైద్యప రీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితం గా మందులు అందజేశారు. ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పరామర్శ



మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి: మండలంలోని ఆర్థివలస గ్రామా నికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ముల్ల ఈశ్వరరావు ఇటీవల మృతి చెందారు.జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షు డు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సోమవారం ఆర్థివలస గ్రామా నికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను పరా మ ర్శించారు. మృతుడు ఈశ్వరరావు చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళి అర్పించా రు.కుటుంబ సభ్యులంతా ఆత్మస్థైర్యంతో ఉం డాలని, అండగా ఉంటామని ధైర్యం చెప్పా రు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ జి ల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీని వాస నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, గవిడి సురేష్, కోరుకొండ దాల య్య, రేవల్ల సత్తిబాబు తదితరులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు

వేపాడ: మండలంలోని కృష్ణారాయుడుపేట ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బాలభాస్కర రావు సోమవారం సందర్శించారు. రికా ర్డులు, విద్యార్థుల వర్క్‌బుక్‌లు, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. చదువు లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపా లని, టీఎంఎల్ చార్టుల ద్వారా సులభంగా అర్థమయ్యేలా బోధించాలని ఉపాధ్యాయు లకు సూచించారు.

క్షయపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వేపాడ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది క్షయ వ్యాధిపై సోమవారం అవగాహన కల్పిం చారు. క్షయ లక్షణాలు, వ్యాధి బారినపడకుం డా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీహెచ్‌ఓ ఆం జనేయులు వివరించారు. గ్రామాల్లో బంధువు లు, స్నేహితులు, గ్రామస్తుల్లో ఎవరికైనా దగ్గు, కఫం, జ్వరం, బరువు తగ్గిపోవ డం, ఆకలి మందగించడం, ఆయాసం, కఫంలో రక్తపు జీరలు పడడం వంటి లక్షణాలు ఉంటే వారిని తక్షణమే సమీప పీహెచ్‌సీ లో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోమని సూచించాలని చె ప్పారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. ప్రిన్సిపాల్ అప్పారావు, హెల్త్ సూపర్‌వైజర్ రమణ, హెచ్ ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగించుకోండి



జమ్మాదేవిపేటలో మాట్లాడుతున్న తహ సీల్దార్ రాములమ్మ

వేపాడ: భూసమస్యల పరిష్కారానికి గ్రామా ల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జె.రాములమ్మ సూచించారు. మండలంలోని నీలకం ఠరాజపురం, జమ్మాదేవిపేట గ్రామా ల్లో సోమవారం రెవెన్యూ సదస్సులు నిర్వ హించారు. ముందుగా గ్రామాల్లో అవగాహన ర్యాలీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.స ర్పంచ్ దేవి, ఉప తహసీల్దార్ సన్యాసి నాయుడు, ఆర్ఐ రామలక్ష్మి, గ్రామపెద్దలు జగ్గుబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి

- ఏటా పెరుగుతున్న ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం
- మెరకముడిదాం మండలంలో మూడేళ్లలో 8 నుంచి 156 ఎకరాలకు విస్తరణ
- అంతర పంటలుగా అరటి, ఆకుకూరలు, కూరగాయలు, మొక్కజొన్న సాగు



యాడిక గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుచేస్తున్న రైతుకు సూచనలు చేస్తున్న హెచ్‌ఓ చంద్రశేఖర్

మెరకముడిదాం: మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం ఏటా పెరుగుతోంది. ప్రభుత్వం ఉచితంగా మొక్కలు, రాయితీపై డ్రిప్‌పరికరాలు అందించడం , ఏటా సాగు ఖర్చులకు సహాయం అందిస్తుండడం తో పాటు తక్కువ పెట్టుబడితో పంట చేతికందడం తో రైతులు ఈ పంట సాగుపై ఆసక్తి కనబరుస్తు న్నారు. ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారు లు రైతు లకు అవగాహన కల్పిస్తూ, సాగు సంబంధిత సల హాలు, సూచనలు అందిస్తున్నారు. మండలంలో మూడేళ్ల క్రితం 8 ఎకరాల తో ప్రారంభమైన ఆయి ల్‌పామ్ సాగు ప్రస్తుతం 156 ఎకరాలకు విస్తరిం చింది. గాదెలమర్రివలస, సాతాం వలస, భైరీపురం, ఉత్తరావల్లి, యాడిక, గర్భాం గ్రామాల్లో ఈ పంట ఎక్కువగా సాగులో ఉంది. ఎకరా విస్తీర్ణా నికి 57 మొక్కలు చొప్పున ఒకరైతుకు గరిష్టంగా 37 ఎకరాల పరిమితి వరకు ఉద్యానవన శాఖ ఉచితం గా మొక్కలు అందిస్తోం ది. అలాగే డ్రిప్ పరిక రాలను 90 శాతం రాయితీపై ప్రభు త్వం అం దిస్తోంది. మొక్కల పెంపకానికి మొదటి నాలుగేళ్ల పాటు ఏడాదికి ఎకరానికి రూ.5 వేలు చొప్పున అం దిస్తున్నారు. మొక్క లు నాటిన నాలుగు సంవత్స రాల తర్వాత పంట దిగు బడి వస్తుంది.ఎకరానికి 8 టన్నుల వరకు దిగుబడి వస్తుందని, సుమారు రూ.80 వేల వరకూ ఆదాయం పొందవచ్చని ఉద్యా నవనశాఖ అధికారులు చెబుతు న్నారు.మొక్కలు నాటిన తర్వాత పంట కోతకు రావడానికి నాలుగేళ్లు పడుతుంది. ఈకాలాన్ని నష్టపోకుండా రైతులు అం తర పంటలుగా అరటి, మొక్కజొన్న, ఆకుకూరలు, కూర గాయలు, మిరప, అపరాలను సాగు చేస్తున్నా రు.వీటి సాగుతో అదనపు ఆదాయం పొందడంతో పాటు ప్రధాన పంట ఆయిల్ పామ్ కు ప్రత్యేకంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాల్సిన పనిలేదని ఉద్యాన వన శాఖ అధికారులు అంటున్నారు.



సాతాంవలసలో ఆయిల్‌పామ్ పంటలో అంతర పంటగా టమాట సాగు

రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి



ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను, ప్రోత్సాహ కాలను రైతులు సద్వినియోగం చేసు కోవాలి. ఉచితంగా ఆయిల్‌పామ్ మొక్కలు ఇవ్వడంతో పాటు నాలుగేళ్ల పాటు వాటి పెంప కానికి ఎకరానికి రూ.5 వేలు అందిస్తున్నాం. డ్రిప్ పరికరాలను రాయితీపై ఇస్తున్నాం. రైతు లకు ఈ పంట సాగుపై అవగాహన కల్పించ డంతో పాటు సలహాలు, సూచనలు అందిస్తు న్నాం. ఆయిల్‌పామ్‌లో అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న, అరటి, తదితర పంటలు సాగుచేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చు.

– చంద్రశేఖర్ ఉద్యానవన అధికారి, చీపురుపల్లి

జాబ్ మేళాలో 21 మంది ఎంపిక



శృంగవరపుకోట: జాబ్‌మేళాకు హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కేశవరావు



చీపురుపల్లిరూరల్(గరివిడి): ఇంటర్వ్యూ చేస్తున్న నెక్సో ఏఐ సాఫ్ట్‌వేర్ కంపెనీ ప్రతినిధులు

శృంగవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్(జేకేసీ), ఏపీ స్కిల్ డవల ప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. జాబ్‌మేళాలకు 47 మం ది నిరుద్యోగ యువకులు హాజరు కాగా ప్రిన్సిపాల్ డాక్టర్ కేశవరావు నేతృత్వంలో వివిధ కంపెనీల ప్రతినిధులు వారికి ఇంటర్వ్యూలు చేశారు. హెటిరో డ్రగ్స్ కంపెనీకి ఏడుగురు, సేఫ్ డ్రైవ్ ప్లస్ కంపెనీకి పది మంది, విశ్వముద్ర ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి నలుగురు ఎంపికయ్యారని జేకేసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఈరన్న తెలిపారు. డీపీఓ భాస్కరరావు,ఎస్‌ఈఈడీపీ పి.లలిత, వైస్ ప్రిన్సిపాల్ కె.వాసుదేవరావు, అధ్యాపకులు సీహె చ్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.శ్రీలక్ష్మి, డి.లక్ష్మణ్, కె. అప్పలరాజు, డి.హైమావతి, డి.రామకృష్ణ, శివకు మార్, కె.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అవంతిలో క్యాంపస్ డ్రైవ్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడిలోని అవంతి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో హైద రాబాద్‌కు చెందిన నెక్సో ఏఐ సాఫ్ట్‌వేర్ కంపెనీ సోమవారం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. స్థానిక కళాశాలతో పాటు అవంతి విద్యాసంస్థలకు చెందిన వివిధ విభాగాలకు చెందిన 251 మంది విద్యార్థులు హాజరు కాగా 21మంది ఉద్యోగాలకు ఎంపికయ్యా రని ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువాజయప్రసాద్ తెలిపారు. ఎంపికై న విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3లక్షల వరకు ఉంటుం దని చెప్పారు. నెక్సో ఏఐ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆపరేషన్స్ మేనేజర్ ఎం.ర ణదీప్, ఏఐ డెవలపర్ వి.మౌనిక, టెక్నికల్ మేనేజర్ కె.సునీల్, హెచ్‌ఆర్ ఆపరేషన్స్ మేనేజర్ పి.హర్షిత, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్‌కు మార్, ప్లేస్మెంట్ అధికారి అభిలాష్ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మెరకముడిదాం: స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.భాస్కరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశా నికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరవు తారని పేర్కొన్నారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పం చ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

కోడి పందాలు నిర్వహిస్తే కేసులు

వేపాడ: మండలంలో సంక్రాంతి, ఆతర్వాత జరిగే తీర్థాల నేపథ్యంలో ఎవరైనా కోడిపం దాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ బి.దేవి సోమవారం ఓ ప్రకటన లో హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో పండగ చేసుకోవాలని, అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడవద్దని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, సారా విక్రయాలు, బెల్టు షాపులు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

వివేకానంద జయంతి వారోత్సవాలు

శృంగవరపుకోట: భవానీ నగర్‌లోని డి.వి.ఎల్.పబ్లిక్ స్కూల్‌లో ఎస్.కోటకు చెందిన మోక్షవిద్య యోగమందిర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వారోత్సవాలను సోమ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపం డితులు భాస్కరశర్మ, తెలుగు పండిట్ బాబూరావు, మోక్షవిద్య యోగమందిర్ కార్యద ర్శి శీలా కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. అనంతరం ఉపాధ్యా యులు, విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత సందేశం పుస్తకాలను పంపిణీ చేశారు.

ఓటర్ల జాబితా ప్రదర్శన



తహసీల్దార్ కార్యాలయ నోటీస్ బోర్డులో ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్న తహసీల్దార్ రాజారావు

చీపురుపల్లి: నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేం ద్రాల నోటీస్ బోర్డుల్లో నూతన ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.రాజారావు తెలిపారు. 2025 జనవరి1 నాటికి అర్హతగా సిద్ధం చేసిన ఓటర్ల జాబితాను చీపురుపల్లి తహసీల్దార్ కార్యాలయం నోటీస్ బోర్డులో సోమవారం ఆయన ప్రదర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటరు రిజిస్ట్రేషన్ నియమావళి ప్రకారం జాబితాను సిద్ధం చేశామన్నారు. నూతన ఓటర్ల జాబితాలు ఓటరు నమోదు అధికారి, సహాయ నమోదు అధికారి వారి కార్యాలయాల్లో అందుబా టులో ఉంచామని, అన్ని పోలింగ్ స్టేషన్‌లలో ప్రద ర్శనకు పెట్టామని చెప్పారు.

60మందికి నేత్ర పరీక్షలు

దత్తిరాజేరు: స్థానిక పీహెచ్‌సీలో విశాఖపట్నానికి చెం దిన శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి ఆప్తాలమిక్ 60 మందికి నేత్రపరీక్షలు చేసి, పదిమందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారని, వీరికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నామని శిబిరం సమ న్వయకర్త సాయికుమార్ తెలిపారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఆనంద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలావస్థలో పాఠశాల భవనం



పెచ్చులూడుతున్న పాఠశాల స్లాబు

గజపతినగరం: మండలంలోని ఎరుకులపేట గ్రామ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావ స్థకు చేరుకుంది. భవనం స్లాబు పెచ్చులూడి పడుతుండడంతో విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తల్లి దండ్రులు భయాం దోళన చెందుతున్నారు. భవనం ఏ క్షణమైనా కూలిపోతుందేమో అన్న తీరుగా ఉం ది. వంటగది కూడా కూలేందుకు సిద్ధంగా ఉం ది. అధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలని విద్యార్థు ల తల్లిదండ్రులు కోరు తున్నారు.

డిస్పెన్సరీ ద్వారా మెరుగైన వైద్య సేవలు



డిస్పెన్సరీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

నెల్లిమర్ల: ఈఎస్ఐ డిస్పెన్సరీ ద్వారా కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జూట్‌మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ వద్ద అన్ని రంగాల కార్మికులతో ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీస ర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో డిస్పెన్సరీలో మందులు లేవని చెబుతూ కార్మికు లను వెనక్కి పంపుతున్నారని తెలిపారు. దీంతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అంతేకా కుండా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడా నికి పనిముట్లు కూడా లేవన్నారు. కార్మికులకు మెరుగైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కారి ్మకులు కొండల కరువులు, పతివాడ లక్ష్మణరావు, పతివాడ సన్యాసినాయుడు, మీసాల లెనిన్, పతివాడ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు లాభదాయకం..

- వెలుగు ఏపీఎం శ్రీనివాస్



కూరగాయల స్టాల్ వద్ద వెలుగు అధికారులు, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు, కొనుగోలుదారులు

డెంకాడ: ప్రకృతి సాగు విధానంలో పంటలు పం డించడం ఎంతో లాభదాయకమని, దిగుబడులు కూడా ఆరోగ్యకరంగా ఉంటాయని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు. మండలంలోని డెంకాడ, అమకాం గ్రామాల్లో ప్రకృతి సాగులో పండించిన కూరగాయల స్టాల్‌ను సోమవారం ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఏపీఓం శ్రీనివాస్, ఎఫ్‌పీజీ ఏపీఎం గురుమూర్తి మాట్లాడుతూ.. రసాయన ఎరువులు, పురుగు మందులను వినియోగించి పంటలు సాగు చేయడం వల్ల పం టలు కలుషితమవుతాయన్నారు. సేంద్రియ ఎరు వులు వినియోగించడం వల్ల ఆరోగ్యకరమైన దిగు బడులు వస్తాయని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు ప్రతి సోమవారం వెలుగు కార్యాలయం వద్ద దిగుబడులు విక్రయిస్తారని, ఈ స్టాళ్లను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ డెంకాడ, అమకాం యూనిట్ ఇన్‌చార్జ్‌లు బి.సుజాత, పి.ధన లక్ష్మి, సీసీ సూరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

జేసీబీతో ఇసుక తవ్వకాలు



పోలీసులు పట్టుకున్న జేసీబీ, ట్రాక్టర్లు

గుర్ల: మండలంలోని చింతలపేట వద్ద చంపా వతి నదిలో జేసీబీలతో ఇసుక తవ్వకాలు యథేచ్ఛగా సాగుతు న్నాయి. యంత్రాలతో తవ్వకాలకు అనుమతులు లేకపోయినా అధికా రుల అండదండలతో తవ్వకాలు సాగుతున్నట్లు సమాచారం. ఎవరైనా ప్రశ్నిస్తే ఇసుక వ్యాపారుల నుంచి అంతా మా ఇష్టం అనే సమా ధానం వస్తుం దని స్థానికులు వాపోతున్నారు. జేసీబీతో ఇసుక అక్రమ తవ్వకాలపై అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్ సిబ్బంది చింతలపేట వద్ద చంపావతి నదిలో ఇసుక తవ్వుతున్న జేసీ బీతో పాటు మూడు ట్రాక్టర్లను పట్టుకొని విడిచిపెట్టేశారు. ఎటువంటి కేసు నమోదు చేయలేదు. దీనివెనుకు స్థానిక నేతల మంత్రాంగం పనిచేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. చంపావతి నదిలో జేసీబీతో ఇసుక తవ్వకాలపై తహసీ ల్దార్ ఆదిలక్ష్మి, ఎస్ఐ నారాయణరావు వద్ద ప్రస్తావించగా గ్రామంలోని అభివృ ద్ధి పనుల కోసం ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని, అందువల్ల జేసీబీ, ట్రాక్ టర్లపై ఎటువంటి కేసు నమోదు చేయలేదని చెప్పారు. జేసీబీతో ఇసుక తవ్వ కాలు చేపట్టకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

• క్షయ రహిత సమాజాన్ని నిర్మిద్దాం



క్షయ(టీబీ) రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ అంబేడ్కర్ కోన సీమ జిల్లా లెప్రసీ, టీబీ నియంత్రణాధికారి డాక్టర్ సీహెచ్‌వి భరత లక్ష్మి అన్నారు.జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని కరకాం, పత్తికాయవలస గ్రామాల్లో ప్రజలకు సోమవారం అవగాహన కల్పించా రు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిపట్ల జాగ్రత్త గా ఉండాలని, టీబీ నియంత్రణ మండలి చేస్తున్న సూచనలను తప్పక పాటించాలని సూచించా రు.టీబీ బారిన పడకుండా ఉండేందుకు ప్రివెంటివ్ మెడిసిన్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిపి, షుగర్ ఉన్న వారంతా తప్పనిసరిగా మందులు వినియోగించాలన్నారు. సర్పంచ్ జమ్ము సావిత్రి, టీబీ నియంత్రణ సూపర్‌వైజర్ జి.లలిత తదితరులు పాల్గొన్నారు. – చీపురుపల్లి

• గోమాతకు పూజలు



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గజపతినగరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఉదయం గోపూజ మహోత్సవం నిర్వహించారు. గజపతినగ రం,ఎం.వెంకటాపురం,తది తర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ముందుగా ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గోమాతకు పసుపు, కుంకుమతో పూజలు చేశారు. – గజపతినగరం

• క్రీడాదుస్తుల వితరణ



మెరకముడిదాం మండలంలోని చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన బాలమిత్ర ఫౌండేషన్ క్రీడాదుస్తులు వితరణ చేసింది. వీటిని విద్యార్థులకు ఎంఈఓ చంద్రశేఖర్ ఆ పాఠశాలలో సోమవారం అందజేశారు. ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. హెచ్‌ఎం ఆల్తి రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడాదుస్తులు సమకూర్చిన బాలమిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుద్దరాజు రామరాజుకు కృతజ్ఞత లు తెలిపారు. సీఆర్‌ఎంటీ శంకరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – మెరకముడిదాం

గౌరవ వేతనాల కోసం ఎదురు చూపు

బొండపల్లి: మండలంలోని ఎంపీటీసీ సభ్యులకు పది నెలలుగా గౌరవవేతనాలు అందడం లేదు. సీఎంఎఫ్‌ఎం పద్దు కింద గత ప్రభు త్వ హయాం లో రెండు నెలలకు ఒకసారి ఎంపీటీసీ సభ్యులకు నెలకు రూ.3 వేలు చొప్పున గౌరవ వేతనాలు జమయ్యేవి. 2024 శాసనసభ ఎన్నికల నోటిఫికే షన్ జారీ అయిన తర్వాత మార్చి నుంచి వీరికి గౌరవ వేతనం నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వ కొలువు దీరి ఆరునెలలు గడిచినా ఇప్పటి వరకు కనీసం ఒక్క నెల గౌరవ వేతనం అయినా ఎంపీటీ సీ సభ్యుల ఖాతాల్లో జమచేయ లేదు. నియోజకవ ర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొం ది. ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన అభివృద్ధి పనులను ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్ లతో చేయించకుండా, వెండర్ విధానంలో అధికార పార్టీ నాయకులతో ప్రభుత్వం చేయిస్తూ తమ హక్కులను కాలరాస్తోందని మండలంలోని పలువురు ఎంపీటీసీలు వాపోతున్నారు. గౌరవ వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వం కాల యాపన చేస్తోందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పం దించి గౌరవ వేతనాలు జమచేయాలని కోరుతు న్నారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శేషుబాబు

గుర్ల: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయా లని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ శేషుబాబు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిశోర బాలికలు, బాలుర వికాసం కోసం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. టీనేజ్ పిల్ల లు ఎక్కు వగా చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అటు వంటిని గుర్తించి అవగాహన కల్పించాలన్నా రు.గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని కోరారు. ఐసీడీఎస్ పీఓ జానకి పాల్గొ న్నారు.